ప్రజాశక్తి

బుధవారం 6 నవంబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి కేశినేని శివనాథ్, చిత్రంలో ఇన్చార్జి కలెక్టర్ నిధి మీనా, ఎంఎల్ఎలు

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- 'దిశ'లో ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎన్‌టిఆర్ జిల్లాలో సమష్టి కృషి ద్వారా అమలు చేసి జిల్లాను అన్ని విధాలా ప్రగతి పథంలో నడుపుదామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎన్‌టిఆర్ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ కేశినేని శివనాథ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనాతోపాటు విజయవాడ తూర్పు, జగ్గయ్యపేట, తిరువూరు ఎంఎల్ఎలు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న 19 శాఖల పరిధిలోని 35 పథకాల అమలు పురోగతిపై చర్చించారు. జిల్లాలోని 16 మండలాలు, 289 గ్రామ పంచాయతీల పరిధిలో 2024-25లో తక్షణ కార్యాచరణగా చేపట్టాల్సిన పనులపైనా సమీక్షించారు. దశల వారీగా చేపట్టాల్సిన పనులు, అందుకు కావాల్సిన వనరుల సమీకరణచర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో ప్రజలకు చేరువయ్యేలా ప్రతి అధికారి, సిబ్బంది కృషి చేయాలని ఎంపి కోరారు. ఎన్‌హెచ్ఎం, ఐసిడిఎస్, బేటీ బచావో బేటా పఢావో, సమగ్ర శిక్ష, పిఎంజిఎస్‌వై, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పీఎం ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, పీఎంఈజీపీ, జల్ జీవన్ మిషన్ ప్రగతిపై సమావేశంలో సమీక్షించారు.

నేటితో ఎంఎల్‌సి ఓట్ల నమోదు పూర్తి

ఉమ్మడి జిల్లాల పరిధిలో 2.26 లక్షల మంది చేరిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గానికి ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఓటర్ల నమోదు ప్రక్రియ బుధవారం సాయంత్రంతో ముగియనుంది. రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలో మంగళవారం సాయంత్రం వరకు 2,26,104 మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో 2,18,436 మంది ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోగా, 7668 మంది ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో దాదాపు 2.50 లక్షల మంది ఓటర్లు నమోదు కాగా, ఈసారి కూడా అదే స్థాయిలో ఓటర్ల నమోదు జరుగుతుందని భావిస్తున్నారు. ప్రధాన పోటీ దారులుగా ఉన్న అభ్యర్థులు కెఎస్ లక్ష్మణరావు (పిడిఎఫ్), ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (టిడిపి), పి.గౌతం రెడ్డి (వైసిపి) తరుపున ఆయా అభ్యర్థులకు చెందిన శ్రేణులు దాదాపు 40 రోజులుగా ఓటర్ల నమోదుపై ప్రచారం చేశాయి. ఓట్ల నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. పట్టభద్రులుగా ఉండి ఓటరుగా నమోదు చేసుకున్న వారి ధృవపత్రాల పరిశీలన ఇప్పటికే ప్రారంభమైంది. పరిశీలన తర్వాత నవంబరు 23న డ్రాఫ్టు నోటిఫికేషన్ జారీ చేస్తారు. డిసెంబరు 9 వరకు అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు చేపడతారు. డిసెంబరు 30న తుది జాబితా ప్రచురిస్తారు. 2021 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులైన వారి నుంచి ఓట్ల నమోదుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 2019 ఎన్నికల్లో 2.50 లక్షల మంది ఓటర్లుగా నమోదైనందున ఈసారి 3.50 లక్షల మంది చేరేలా ప్రయత్నిస్తామని జిల్లా అధికారులు ప్రకటించినా, ఆ స్థాయిలో పట్టభద్రుల నుంచి స్పందన రాలేదు. జిల్లాల పునర్విభజన తర్వాత కొత్త జిల్లాల ప్రాతిపదికన నమోదు ప్రక్రియను సంబంధిత రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. అత్యధికంగా గుంటూరు జిల్లాలో 74,754 మంది, ఎన్‌టిఆర్ జిల్లాలో 46,319 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. పల్నాడు జిల్లాలో 40,105, కృష్ణా జిల్లాలో 38,562 మంది నమోదు చేసుకున్నారు. ఏలూరు జిల్లా పరిధిలోని నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లో 9,982 మంది, బాపట్ల జిల్లా పరిధిలోని బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల పరిధిలో 16,382 మంది నమోదు చేసుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షణలో తహశీల్దార్లు, ఆర్‌డిఒలు, మున్సిపల్ అదనపు కమిషనర్లు దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. కొన్ని ప్రాంతాల్లో టెన్తు, ఇంటర్ సర్టిఫికెట్లు తప్పని సరిగా ఉండాలన్న షరతు అమలు చేస్తున్నారు. నేరుగా డిగ్రీ సర్టిఫికెట్లు ఇస్తే కాదని కూడా షరతు పెడుతున్నట్టు పలువురు అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. టెన్తు, ఇంటర్‌తో సంబంధం లేకుండా 2021కి ముందు డిగ్రీ పూర్తయినట్టు ధృవపత్రాలు ఉంటే సరిపోతుందని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఎక్కువ మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు.

పట్టభద్రుల ఓట్ల నమోదు వివరాలు

జిల్లా	ఆన్‌లైన్ దరఖాస్తులు	ఆఫ్‌లైన్
గుంటూరు	74,316	0,438
ఎన్‌టిఆర్	43,910	2,409
పల్నాడు	38,667	1,438
కృష్ణా	36,026	2,536
బాపట్ల	16,150	0,232
ఏలూరు	09,367	0,615
మొత్తం	2,18,436	7,668

జనవరిలో అజో-విభో, కందాళం పురస్కారాలు

ఫౌండేషన్ వ్యవస్థాపకులు అప్పాజోశ్యుల సత్యనారాయణ వెల్లడి

ప్రజాశక్తి-విజయవాడ : అప్పాజోస్యుల - విష్ణుభొట్ల - కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యాన జనవరి 2 నుండి 5వ తేదీ వరకు విజయవాడలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అజో-విభో- కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోశ్యుల సత్యనారాయణ తెలిపారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 32వ వార్షికోత్సవంలో భాగంగా 2025 సంవత్సరం ప్రతిభామూర్తి జీవితకాల సాధన, విశిష్ట సాహితీమూర్తి జీవితకాల సాధన, సరిలేరు నీకెవ్వరు పురస్కారం, రంగ స్థల సేవామూర్తి పురస్కారాల ప్రదానోత్సవం, రాష్ట్ర స్థాయి కథా నాటిక పోటీలు జరుగుతాయని తెలిపారు. దీనిలో భాగంగా పలువురు సాహితీమూర్తులకు సన్మానం, వివిధ అంశాలపై చర్చా గోష్టులు, తెలుగు రాష్ట్రాల స్థాయిలో నాటికల పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. జనవరి 3న సరిలేరు నీకెవ్వరు, 4న విశిష్ట సాహితీమూర్తి పురస్కారం, 5న ప్రతిభామూర్తి పురస్కారం అందజేయ నున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ కన్వీనర్ ఆచార్య డిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రతిభామూర్తి జీవితకాల సాధన పురస్కారానికి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన పరిశోధకులు ఆచార్య తంగిరాల వెంకటసుబ్బారావును ఎంపిక చేశామన్నారు. అలాగే విశిష్ట సాహితీమూర్తి జీవితకాల సాధన పురస్కారానికి పల్నాడు జిల్లా చెర్వుకొమ్ముపాలెంనకు చెందిన న్యాయవాది, అరసం నాయకులు పెనుగొండ లక్ష్మీ నారాయణను ఎంపిక చేసినట్లు తెలిపారు. సరిలేరు నీకెవ్వరు సాహితీ పురస్కారాన్ని ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం ఎనికేపాడుకు చెందిన దళిత సాహిత్య పరిశోధకులు డాక్టర్ కోయి కోటేశ్వరరావుకు అందజేయనున్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో పిఆర్ఒ డి.రామ కోటేశ్వరరావు, జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు, ప్రజానాట్యమండలి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు జివి.రంగారెడ్డి, అరసం జిల్లా కార్యదర్శి పరుచూరి అజయ్‌కుమార్, ప్రముఖ రంగస్థల ప్రయోక్త వైఎస్.కృష్ణేశ్వరరావు పాల్గొన్నారు.

పురస్కారాల కరపత్రం ఆవిష్కరిస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోశ్యుల సత్యనారాయణ తదితరులు

ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిన విద్యార్థులు

- మూడేళ్లతో పోలిస్తే 34,971 మంది తగ్గుదల
- పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల కొరతే కారణం !

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూళ్లలో విలీనం చేయడం, ఉపాధ్యాయఖాళీలు భర్తీ చేయకపోవడం ప్రభుత్వ పాఠశాలలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్చడానికి, చదివించడానికి తల్లిదండ్రులు వెనుకంజవేస్తున్నారు. రెండు సంవత్సరాలు వరుసగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. కృష్ణాజిల్లాలో 2022-23 విద్యా సంవత్సరంతో పోలిస్తే 2024-25లో 34,971 మంది విద్యార్థులు తగ్గిపోయారు. మరోవైపు ప్రయివేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుదల ఇలా

2022-23 విద్యా సంవత్సరంలో 1,373 ప్రభుత్వ పాఠశాలల్లో 1,28,071 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే 2023-24లో 27,270 మంది విద్యార్థులు తగ్గిపోయారు. విద్యార్థులు సంఖ్య 1,00,801 ఉంది. గత ఏడాదితో పోల్చితే 2024-25 విద్యాసంవత్సరంలో 7,701 మంది విద్యార్థులు తగ్గిపోయారు. ఈ ఏడాది 93,100 మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు.

విలీనం సమస్యలు, టీచర్ల కొరత

గత ప్రభుత్వ హయాంలో జిల్లాలోని 100కుపైగా ప్రాథమిక పాఠశాలల్లోని మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూళ్లలో విలీనం చేశారు. ఈ క్రమంలో ఇంటి సమీపంలో ప్రభుత్వ పాఠశాల అందుబాటులో లేకపోవడంతో తమ పిల్లలను అందుబాటులో ఉండే ప్రయివేటు పాఠశాలల్లో చేరుస్తున్నారు. గత ఐదేళ్లకాలంలో ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో ఉపాధ్యాయుల కొతర ఏర్పడుతోంది. పాఠశాలల్లో 500కుపైగా బోధనా సిబ్బంది కొరత ఉంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందదనే ఆందోళనతో ఎక్కువ మంది ప్రయివేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు.

ప్రయివేటులో పెరిగిన విద్యార్థుల సంఖ్య 18,041

ఈ కాలంలో జిల్లాలోని 422 ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఈ పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరంలో 1,07,866 మంది విద్యార్థులున్నారు. ఈ ఏడాది ఆ సంఖ్య 1,25,907కు చేరింది. విద్యార్థుల సంఖ్య 18,041 పెరిగింది.

ఎస్‌హెచ్‌జి ప్రొఫైల్ యాప్ రూపకల్పన

- మెప్మా సిబ్బందికి డేటా వెరిఫికేషన్‌పై శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : స్వయం సహాయక బృందాల్లో ఉన్న ఖచ్చితమైన వివరాల కోసం ఎస్‌హెచ్‌జి ప్రొఫైల్ యాప్‌ను మెప్మా రూపొందించింది. అందులో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న సీతన్నపేటలోని జిఎస్ఆర్ కళ్యాణ మండపంలో సోమవారం, మంగళవారం మెప్మా సిబ్బందికి, రిసోర్స్ పర్సన్‌లకు ఎస్‌హెచ్‌జి ప్రొఫైలింగ్ యాప్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 16 వేల స్వయం సహాయక సంఘాల 1,60,000 మంది సభ్యుల సమాచారం నవీకరణను మెప్మా చేపట్టింది. దశాబ్ద కాలంగా సంఘాల సభ్యుల డేటా నవీకరణ జరగలేదు. చాలా సంఘాల్లో సభ్యులు మరణించిన, వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన, కొంతమంది రెండు మూడు సంఘాల్లో కూడా ఉన్న బ్యాంకు ద్వారా రుణం సక్రమంగా చెల్లించలేక కొన్ని సంఘాలు మధ్యలోనే నిలిచిపోయాయి అలాంటి వాటిని ఇకపై నవీకరించడానికి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఎస్‌హెచ్‌జి ప్రొఫైలింగ్ యాప్ ద్వారా సర్వేకు సన్నాహాలు చేస్తున్నారు. సర్వేలో ప్రతి మహిళ సమగ్ర వ్యవహారాలు సేకరించి వారి ఆర్థిక పరిస్థితులు, కుటుంబంలోని పిల్లలు ఆధార్, రేషన్ కార్డులు బ్యాంకు ఖాతా వివరాలు రుణాలు వారి జీవనోపాదుల వివరాలు సేకరించనున్నారు. ఈయాప్ ద్వారా ఇప్పటికే రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల మెప్మా పీడీలకు రాష్ట్రస్థాయి శిక్షణ, సమావేశం నిర్వహించారు.

సిపిఎం సీనియర్ సభ్యులు విడుదల రవణమ్మ మృతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సిపిఎం సీనియర్ సభ్యులు విడుదల రవణమ్మ (68) సోమవారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. వన్‌టౌన్ గొల్లపాలంగట్టు క్వారీ రోడ్డులో నివాసం ఉంటున్న ఆమెకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. భర్త గతంలోనే చనిపోయారు. మహిళా సంఘంలో బాధ్యతలు చేపట్టి అనేక ప్రజా ఉద్యమాలకు కషి చేశారు. కోడలు స్వప్న ప్రస్తుతం ఐద్వా డివిజన్ కార్యదర్శిగా ఉన్నారు. కుమారుడు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యునిగా ఉన్నారు. ఆమె తండ్రి ఖరీదు అప్పారావు సిపిఎం సీనియర్ నాయకులుగా గతంలో ఉన్నారు. ఆమె భౌతికకాయాన్ని పలువురు నేతల సందర్శించి నివాళు లర్పించారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, పశ్చిమ నగర కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, ఐద్వా పశ్చిమ నగర కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి, పార్టీ నగర కమిటీ సభ్యులు ఎం.కొండారెడ్డి, రాజు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. రవణమ్మ అంత్యక్రియలు మంగళవారం జరిగాయి.

రవణమ్మ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, కార్పొరేటర్ సత్యబాబు; అంతర్ చిత్రంలో రవణమ్మ (పాతచిత్రం)

సీ - ప్లేన్ ప్రారంభోత్స ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో మొదటిసారిగా ఈనెల 9న పున్నమిఘాట్ సమీపంలోని బబ్బూరి గ్రౌండ్స్‌లో జరిగే సీ – ప్లేన్ ప్రారంభోత్సవం ఏర్పాట్లను ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు గౌతమి షాలి, కష్ణ మూర్తి నాయుడు, ఎడిసిపి జి.రామకృష్ణ, మ్యారీటైం బోర్డ్ సీఈవో ప్రవీణ్ ఆదిత్య, సబ్ కలెక్టర్ కె.చైతన్య, విఎంసి అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఇఇ వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటితో ఎంఎల్‌సి ఓట్ల నమోదు గడువు పూర్తి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కృష్ణా–గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలకు ఓట్ల నమోదు గడువు బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో ఇంకా మిగిలి ఉన్న పట్టభద్రులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా డిఆర్ఒ ఎం.లక్ష్మీ నరసింహం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఓటు ఉన్నవారు కూడా ఈసారి ఎన్నికల్లో ఓటు వేయాలంటే మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. ఫారం–18 ద్వారా ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు.

విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలపై సిపిఐ ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : కూటమి ప్రభుత్వం విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలను పోటు పొడిచిందని సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. ట్రూ అప్ ఛార్జీల ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎన్టీఆర్ జిల్లా సమితి ఆధ్వర్యాన విజయవాడ చుట్టుగుంట సబ్ స్టేషన్ వద్ద మంగళవారం ధర్నా చేశారు. ముందుగా చుట్టుగుంట విశాలాంధ్ర కార్యాలయం వద్ద నుండి బ్రహ్మానంద రెడ్డి నగర్ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సబ్‌స్టేషన్ అధికారి కార్యాలయంలో బైఠాయించి ఆందోళన చేపట్టారు. సబ్ స్టేషన్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యుడు అప్పర్బోతు రాము అధ్యక్షతన జరిగిన ధర్నాలో దోనేపూడి శంకర్ మాట్లాడుతూ టిడిపి, బిజెపి జనసేన ప్రభుత్వం ప్రజలను మోసగించిందన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని చెబుతూ డిస్కములకు లబ్ధి చేకూర్చే విధంగా సుమారు రూ.18 వేలకోట్ల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నెత్తిన వేసిందన్నారు.

IN THE COURT OF THE IInd ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA

E.P.No.30/2019 in O.S.No.243/2014

Between:

Gandrapu Kiran Kumar .... Decree Holder

AND

Kolluri Anitha ... Judgement Debtor

Judgement Debtor :

Kolluri Anitha, W/o. Pagol Venkateswara Rao, R/o. D.No.26-41-1/14A, Krishna Murthy Street, Gandhi Nagar, Vijayawada-3, Krishna Dist, A.P.-520003.

పై నెంబరు ఇ.పి.ని డి.హెచ్.ఆర్. సదరు జె.డి.ఆర్ పై డిక్రీ బాకీ వసూలు నిమిత్తం సేల్ ఇ.పి. దాఖలు చేయగా, అందులో సదరు జె.డి.ఆర్.కు U/s 21 rule 54 (1) (A) నోటీసులు ఈ ప్రకటన ద్వారా జారీ చేయు నిమిత్తం పైన సూచించిన కోర్టు వారు ది.15-11-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కావున సదరు జె.డి.ఆర్. ది.15-11-2024 తేదీన పైన సూచించిన కోర్టు వారి ఎదుట ఉదయం గం.10.30 ని.లకు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరు అయి తమకు గల అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేదీ: 15-11-2024

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం///
దివి. రోహిణి కుమార్,
అడ్వకేట్ ఫర్ డి.హెచ్.ఆర్.
కంకిపాడు, విజయవాడ.
సెల్: 8977478899

ప్రకటన

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి, రాజమహేంద్రవరం వారి కోర్టులో

A.S. No. 21/2024

Between:

Kadiyala Lakshmi and Others ***...Appellants***

AND

Vallabhaneni Krishna Murthy and Others ***...Respondents***

R-1: Vallabhaneni Krishna Murthy, S/o. Veerayya, D.No. 1-228, Koranki Village, Penamaluru Mandal, Vijayawada, Krishna District.

R-2: Polimetla Srilakshmi, W/o. Murali Mohan, D.No. 1-228, Koranki Village, Penamaluru Mandal, Vijayawada, Krishna District.

పై నెంబరు అప్పీలు R1 & R2 లకు నోటీసు నిమిత్తం దివి. 12-11-2024వ తేదీన వాయిదా అయియున్నది. గాన సదరు R1 & R2 లు పైన వ్రాసిన తేదీ **దివి. 12-11-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 లకు** పై నెంబరు అప్పీలు విషయమై అభ్యంతరములున్న ఎడల స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట పై కోర్టులో హాజరై శ్రీ కోర్టు వార్కి మనవి చేసుకొనవలెను. లేని ఎడల శ్రీ కోర్టు వారిచే R1 & R2 లు పైన Exparte Orders Pass కాబడును.

CH.PRABHAKAR RAO
రాజమహేంద్రవరం Advocate for Appellants
25-10-24 Rajamahendravaram

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL CUM XXV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD

OP. No. 1551 OF 2022

Between:

Boddu Krishnaveni **...Petitioner**

AND

M. Nagaraju & another **...Respondents**

To,

1. M. Nagaraju, S/o. Nageshwar Rao, aged about: 56 years, Occ.: Driver Tractor No.AP16-AN-6435, its Trailor No.AP16-KB-7142, R/o. 7-60, Rayanapadu, Vijayawada Rural, Krishna District - 521241. **...R1**

2. Siva Nagendramma Majela, W/o. Rama Krishna, aged: Major, Occ.: Business, Owner of Tractor No. AP16-AN-6435, its Trailor No.AP16-KB-7142, R/o. Dr. Swamy Street, Pandurangа Mahal, Gandhinagar, Vijayawada Urban, Krishna District. **...R2**

Whereas the Petitioners herein has instituted MVOP for seeking compensation on the account of accident against you. You are hereby summoned to appear in the court of Hon'ble MACT-cum-XXV Addl. Chief Judge, City Civil Court at Hyderabad, in person or through Advocate duly instructed, on 22-11-2024 at 10:30 a.m., failing which the matter will be heard and ex-parte. decided

//By order of the Hon'ble Court//

M Polishetty
G.V. Saibabu
Advocates
#11-5-410/2/5,St. No.10, Sri Venkateshwara Colony, Saroornagar, Hyderabad, T.S.
Cell No:7013558489

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 6వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టుకు

I.A.No:64/2024 in IP No: 72/2015

Between

Official Receiver Krishna, Machilipatnam, ... Petitioner

AND

చుండూరు.రాజా రామచంద్రరావు
S/o దుర్గయ్య, ది. D.No.14/122-18-C-1,
పార్థసారధి నగర్, ఈడేపల్లి, మచిలీపట్నం.
2వ ప్రతివాది.

పై నంబర్లో ప్రతివాదులైన మీ హాజరు 26-11-2024 నాడు వాయిదా అయివున్నది. కావున ఆరోజు న ఉదయం గం.10.30ని. స్వయముగా గాని లేక న్యాయవాది ద్వారా గాని పైకోర్టు వారు ఎదుట హాజరై మీపై గల ఆక్షేపణలు తెలుసుకొనగలరు. లేనియెడల మీకు పరోక్షముగా తదుపరి గ్రంథము జరిపించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా 26-11-2024.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
పిటిషనర్ తరపు న్యాయవాది
శ్రీపతి బాలసుబ్రమణ్యం,
మచిలీపట్నం. మచిలీపట్నం.

పింఛన్ పుస్తకం పోయినది

మా తండ్రిగారు (లేటు) ఇమ్మిడి సెట్టి నాగేశ్వరరావు ది.19-9-2024 ఇబ్రహీంపట్నం నుండి కొండపల్లి రైల్వే స్టేషన్ సెంటర్‌కు బస్సులో ప్రయాణించు చుండగా పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధిం చిన ఆయన పింఛను పుస్తకము పోయినది . పుస్తకము నెంబర్. **PPO Number (CFMS ID.80174517) E.E PRI/KNA/3856/SP/ 2016/07.09.2016 No T3504914**

ఇట్లు
కుమారుడు
ఇమ్మిడిశెట్టి నాగరాజు

NAME OF CHANGE

I, **JOHN BEE SHAIK, W/o Subhani Shaik,** residing at 1-43, Kethanakonda, Ibrahim patnam Mandal, NTR District - 521456, have changed my name to **JANBI SHAIK** for all purposes.I shall henceforth be known as **JANBI SHAIK**. This declaration is made to clarify that my previous name, **JOHN BEE SHAIK,** is the same person as **JANBI SHAIK**.

పారిశుధ్య విభాగంలో ఆప్కాస్ కార్మికుల భర్తీ

ప్రజాశక్తి-విజయవాడ : శాశ్వత ఉద్యోగుల నియామకంపై నిసేధం అమలులో ఉన్నందున శాశ్వత పారిశుధ్య కార్మికుల స్థానంలో అప్కాస్ పబ్లిక్‌హెల్త్ వర్కర్లను భర్తీ చేసి, వారి ద్వారా పారిశుధ్య పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ఇన్చార్జి అధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ సురేష్‌బాబు తెలిపారు. 'భర్తీ ఎప్పుడో' శీర్షికన ప్రజాశక్తిలో సోమవారం ప్రచురించిన కథనంపై ఆయన స్పందిస్తూ పర్మినెంట్ కార్మికులను భర్తీ చేసుకోవడం ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిషేధంలో ఉన్నందని తెలిపారు. వారికి బదులుగా అన్ని డివిజన్లలో ఆప్కాస్ కార్మికులను భర్తీ చేసుకొని పారిశుధ్య పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా చేస్తున్నామని తెలిపారు. శాశ్వత ఉద్యోగులపై పని భారం పెరగకుండా నివారిస్తున్నామని తెలిపారు.

జాబ్‌మేళాలో 46 మంది ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్‌డిఎ – సీడాప్, విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సంయుక్త అద్వర్యంలో మంగళవారం నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ముత్తూట్ ఫిన్‌కార్ప్, పేమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారని తెలిపారు. మొత్తం 127 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 46 మంది ఎంపికయ్యారని తెలిపారు. మిగిలిన వారిలో 19 మంది షార్ట్ లిస్టెడ్ అయ్యారని తెలిపారు.

మహారాజశ్రీ రామచంద్రాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A. No. 638/2022 in O.S. No. 54/2022

Between:

కర్రి వెంకటరెడ్డి, S/o. సుబ్బారెడ్డి, డోర్ నెంబర్: 7-49/3, పల్లపు వీధి, మాచవరం గ్రామం, రాయవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పిన్ కోడ్ 533 261 **-పిటిషనర్/ వాది**

మరియు

మద్దాల సురేష్, S/o. ప్రసాద్, డోర్ నెంబర్: 36-8-45/2, నెహ్రూ నగర్, శిఖామణి సెంటర్, మంగలరాజపురం, వెంకటేశ్వరపురం, విజయవాడ అర్బన్, ఎన్.టి.ఆర్.జిల్లా, పిన్‌కోడ్ 520010 **-రెస్పాండెంట్/ ప్రతివాది**

పై నెంబరు పిటిషన్ గ్రంధమునకు గాను రెస్పాండెంట్/ ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్టు నోటీసులను త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 14-11-2024 ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి
కోటిపల్లి లోవరాజు
జి.మల్లేశ్వరరావు
న్యాయవాదులు, రామచంద్రాపురం

మహారాజశ్రీ రామచంద్రాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S. No. 54/2022

Between:

కర్రి వెంకటరెడ్డి, S/o. సుబ్బారెడ్డి, డోర్ నెంబర్: 7-49/3, పల్లపు వీధి, మాచవరం గ్రామం, రాయవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పిన్ కోడ్ 533 261 **-వాది**

మరియు

మద్దాల సురేష్, S/o. ప్రసాద్, డోర్ నెంబర్: 36-8-45/2, నెహ్రూ నగర్, శిఖామణి సెంటర్, మంగలరాజపురం, వెంకటేశ్వరపురం, విజయవాడ అర్బన్, ఎన్.టి.ఆర్.జిల్లా, పిన్‌కోడ్ 520010 **-ప్రతివాది**

పై నెంబరు దావా గ్రంధమునకు గాను ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్టు నోటీసులను త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 14-11-2024 ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి
కోటిపల్లి లోవరాజు
జి.మల్లేశ్వరరావు
న్యాయవాదులు, రామచంద్రాపురం

NOTICE
UNDER ORDER 21 RULE 22 OF C.P.C
IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
E.P.NO: 366 / 2022 IN O.S.NO: 267 / 2012

BETWEEN:-

Sarikonda Jyothi, W/o. Trilok Chand Resident of Door No: 74-65-45, Ganesh Residency, Mega Town Ship, Patamata, Vijayawada - 520010. DHR

AND

1. Kona Srinivas & 2.Kona Sriram, S/o. Venkata Narayana, Flat No.106, Sri Ram Towers, Brindavan Colony, Labbipet, Vijayawada - 520010. JDR's 1 & 2

The above said JDR's 1 and 2 are hereby directed to appear before the Hon'ble court on 20-11-2024 at 10.30 A.M personally or through advocate and to file counters if any against the above petition, if not the JDR's 1 and 2 will be decided exparte.

Hearing Date: 20-11-2024

Shaik Abdul Rasheed, B.Com, LL.M., Advocate,
Door No: 30-9-12,
Namburi Vari Street,
Durga Agraharam, Eluru Road,
Vijayawada - 520 002.
Cell No - 9440496347

Notice
IN THE COURT OF THE XIV ADDL.DIST JUDGE:: VIJAYAWADA
F.C.O.P.No.1647/2022

Between:

Tammisetty @ Vemula Venkata Tirupathamma ... petitioner

Versus

Tammisetty Vijay Babu ... Respondent

To,

Tammisetty Vijay Babu, S/o.Tammisetty Krishna, R/o. Ajith Singh Nagar, Krishna Hotel Centre, Vijayawada, Krishna Dt., A.P.

పై నెంబరు ఓ.పి.లోని పిటీషనరు, రెస్పాండెంటుతో జరిగిన వివాహంను రద్దు చేయమని దాఖలు చేసిన పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.26-11-2024నకు వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

ఉప్పు దుర్గా భవాని,
పిటీషనరు తరపు న్యాయవాది,
గుంటూరు,
సెల్:99632 60142

సమస్యలు పరిష్కరించాలని 104 సిబ్బంది వినతి

ప్రజాశక్తి-గన్నవరం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గన్నవరం 104 సిబ్బంది వైద్యాధికారిణి డాక్టర్ సుజనకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, కుటుంబాలను పోషించటం కష్టం అవుతుందని వాపోయారు. అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పియఫ్ తిరిగి చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని, డిఎస్‌సి ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టులో పెట్టాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది బి.సుబ్బారావు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: ఏపీలో 104 ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వ్యాకనూరు పిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ రాహుల్ ప్రభాకర్ డాక్టర్ రియాజ్ లకు మెమోరాండం సమర్పించారు. ఇప్పటివరకు తమకు బాధ్యత వహించిన అరబిందో యాజమాన్యం సకాలంలో జీతాలు ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురి చేసిందని దీనితో సమస్యలు పరిష్కారం కోరుతూ తమ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు 14 రోజులపాటు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కార్యక్రమంలో భాగంగా మంగళ వారం వేకనూరు పిహెచ్ సి లో వైద్యులకు మెమోరాండం అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల క్రితం తమను అరబిందో యాజమాన్యానికి అప్పగించిందన్నారు. అప్పటినుండి డ్రైవర్ డీఈవోలుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఇతర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కంటే తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామన్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసిన పరిష్కరించలేదని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం అరబిందో యాజమాన్యంతో చర్చించి తమకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలన్నీ ప్రభుత్వం ఇప్పించాలని డిమాండ్ చేశారు. 14 రోజుల్లో తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనను ఉధతం చేస్తామని హెచ్చరించారు. మెమోరాండం సమర్పించిన వారిలో డ్రైవర్ జి నాంచారయ్య డీఈవో పి స్వాతి ఉన్నారు.

ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలం సూరపనేనివారిపాలెం దళితవాడలో టిడిపి, వైసిపి నేతలు బాహాబాహీ దిగారు. సోమవారం రాత్రి స్థానికంగా ఉన్న వివాదాల నేపథ్యంలో ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో తమకు గాయాలైనట్లు టిడిపి కార్యకర్తలు స్థానిక పోలీస్ స్టేషన్లో అర్ధరాత్రి ఫిర్యాదు చేశారు. తమ ఇళ్లపై కూడా టిడిపి కార్యకర్తలు దాడి చేశారని వైసిపి నేతలు కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సూరపనేనివారిపాలెంలో ఇరుగ్రూపులు ఘర్షణ పడుతున్న విషయం తెలుసుకున్న ఎస్ఐ తమ సిబ్బందితో వెళ్లి గొడవ పెద్దది కాకుండా సర్దిచెప్పారు. రాత్రి వేళ ఈ ఘటన జరగటంతో సామాజిక మాధ్యమాల్లో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ మెస్సేజ్ లు పెట్టడంతో మండల వ్యాప్తంగా ఈ విషయమై ప్రజలు చర్చించుకున్నారు. మంగళవారం సాయంత్రం ఇరువర్గాలు రాజీ పడినట్లుగా తెలిసింది.

వాటర్ ట్యాంకర్ ఢీకొని బాలుడు మృతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వాటర్ ట్యాంకర్ ఢీకొని రామాని సాయి(5) అనే బాలుడు మృతిచెందిన సంఘటన మంగళవారం స్థానిక 23వ డివిజన్ పెద ఉల్లింగి పాలెంలో జరిగింది. బాలుడు తల్లి దండ్రులు రామాని రాంబాబు, నాగలక్ష్మి చేపల మార్కెట్లో పని చేసుకుని జీవనం సాగిస్తారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బందరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు ఇనగుదురు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెల్ట్ షాపులపై దాడులు

ప్రజాశక్తి-గన్నవరం: సూరంపల్లి గ్రామంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. అక్రమంగా బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నిమిత్తం గన్నవరం ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. బెల్ట్ షాపుల్లో ఒకరి నుంచి 24 మద్యం బాటిళ్ళు, మరొకరి నుంచి 34 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయుడు అరెస్టు

ప్రజాశక్తి-కోడూరు: బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని అరెస్టు చేసినట్లు కోడూరు ఎస్సై చాణిక్య తెలిపారు. సోమవారం బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని నరసింహపురం ఎంపీయుపి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కటికల వేణుగోపాలరావుని అదుపులోకి తీసుకొని పోక్సో కేస్ నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం మంగళవారం మొవ్వ కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నంలోని ఆదిత్య డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు రహదారి ప్రమాదాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ సదస్సులో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించడం వల్లే మనం రోడ్డు ప్రమాదాలను తగ్గించగలుగుతామని, ప్రతి వాహనదారుడు హెల్మెట్ లేదా సీటుబెల్ట్ వంటి భద్రతా పరికరాలు తప్పనిసరిగా ఉపయోగించాలని, ట్రాఫిక్ నియమాలను విస్మరిస్తే జరిగే ప్రమాదాలు మరియు వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. రహదారి ప్రమాదాలు ఎలా జరుగుతాయో మరియు వాటి నివారణ చర్యలు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలు ఎలా రక్షించబడతాయో ఉదాహరణలతో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల, ట్రాఫిక్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రధాన కమిషనర్ భూ పరిపాలన (సీసీఎల్‌ఏ) జయలక్ష్మి మంగళవారం జిల్లా కలెక్టర్లతో అమరావతి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం, ఫ్రీ హోల్డ్ భూముల వెరిఫికేషన్, వాటర్ ట్యాక్స్ అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ వీడియో కాన్ఫరెన్స్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసంలో వచ్చిన అర్జీలు వాటి పరిష్కారం గురించి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి ఏపి ప్రాంతాల్లో ఏపి సమస్యలపై ఎక్కువగా అర్జీలు వస్తున్నాయో గుర్తించి, ఆయా సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహించాలని, అదేవిధంగా ఎక్కువగా రీఓపెన్ అయ్యే సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం నిర్వహించినప్పుడు, మీసేవ ద్వారా అందించే పౌర సేవలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరించాలని సిసిఎల్ఎ కలెక్టర్లకు సూచించగా, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓకు సూచించారు.

అగ్నికుల క్షత్రియులకు అండగా ఉంటాం : బాలశౌరి

ప్రజాశక్తి-కోడూరు: అగ్నికుల క్షత్రియులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అగ్నికుల క్షత్రియులు ఉన్న గ్రామాల్లో వంద శాతం సిసి రోడ్లను నిర్మిస్తామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక పేర్ల సుబ్బారావు ఇండోర్ స్టేడియం వద్ద మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులు 12,30,850 రూపాయలతో 237 మంది మత్స్యకారులకు ఐస్ బాక్సు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ రామకృష్ణాపురం గ్రామంలో అతి త్వరలోనే బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను ప్రారంభించనున్నట్లు, తద్వారా ఆ ప్రాంతంలోరైతులు రుణాలు పొంది ఆర్థిక అభివద్ధి సాధించవచ్చని ఆయన అన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఐస్ బాక్సులను మత్స్యకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని, అవనిగడ్డ నియోజకవర్గానికి కనక మేడల రవీంద్ర కుమార్ రాజ్యసభ సభ్యులుగా ఉన్నప్పుడు అత్యధికంగా నిధులను అవనిగడ్డ నియోజకవర్గానికి కేటాయించారని, కోడూరు మండలంలో కూడా ఆయన కేటాయించిన నిధులతో స్కిల్ డెవలప్మెంట్ చాలా అద్భుతంగా రూపుదిద్దుకుంటుందని ఆయన అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు కనకమెడల రవీంద్ర కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మండలి వెంకట్రామ్, రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, కోడూరు మండల జనసేన, టిడిపి నాయకులు మరే గంగయ్య, బండే శ్రీనివాసరావు, కొండవీటి సునీత, గుడివాక శేషుబాబు, యాసం చిట్టిబాబు, బచ్చు వెంకట్నాథ్, సర్పంచులు కనగాల వెంకటేశ్వరరావు, ఎర్రంశెట్టి శ్రీ దుర్గ పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నాగాయలంక: పర్రచివర పంచాయతీ శివారు దుర్గాప్రసాద్ పురంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన మెండు నాగమల్లేశ్వరరావు కుటుంబానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ బొండాడ రాఘవేంద్రరావు అక్కయ్య అల్లపర్తి జయంతి ద్వారా రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొండాడ శివ పార్వతి, మండలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ విత్తనాల విక్రయంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఘంటసాల: చల్లపల్లికి చెందిన ఓ ప్రైవేట్ ట్రేడర్స్ నుంచి తీసుకొచ్చిన విత్తనాలు సాగు చేయటంతో రైతు తీవ్రంగా నష్టపోయిన సంఘటన ఘంటసాల మండలంలో చోటుచేసుకుంది. ఘంటసాల మండలం చిన్నకళ్లేపల్లి గ్రామంలో నివాసముండే గుత్తికొండ వెంకట సుబ్బారావుకు చినకళ్లేపల్లి, శ్రీకాకుళం రెవెన్యూ పరిధిలోని గోగినేనిపాలెం గ్రామాల్లో 19 ఎకరాల మాగాణి భూమి ఉంది. చల్లపల్లిలోని శ్రీ దుర్గాభవాని ట్రేడర్స్ వద్ద నుంచి ఎంటియు 1224 (గణపతి సీడ్స్) విత్తనం కొనుగోలు చేసి సాగు చేశారు. ఈ క్రమంలో పూత, పిండ దశలో పంట సక్రమంగా పెరగకపోవడం, ఏడు నెలలు అయినా ఇప్పటి వరకు కొంత భాగం పక్వానికి రాకపోవడంపై ఆ విత్తనాలు కల్తీవని గుర్తించి మండల వ్యవసాయ శాఖాధికారి కె.మురళీకృష్ణకు సమాచారం అందించారు. ఆయన మంగళవారం పంటను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాదబాబు, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వేమూరి రత్నగిరిరావు పంటను పరిశీలించి మాట్లాడుతూ కల్తీ విత్తనాలతో రైతును మోసగించిన దుర్గాభవాని ట్రేడర్స్ యజమానిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు సరిగా పర్యవేక్షించకపోవటం కారణంగానే కల్తీ విత్తనాలు మార్కెట్లో విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. సీడ్ యాక్ట్ 1966 అనుసరించి సీడ్ సరఫరా చేసిన వారిపై తగు చర్యలు తీసుకుని రైతుకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.



ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్లకు సత్కారం

ప్రజాశక్తి - భవానీపురం : ఎపి ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుని ఎన్టీఆర్ జిల్లా టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నందమూరి తారక రామారావు ఆర్టీసీ ప్రాంగణంలో ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ ఓటర్ నమోదు వివరాలను, టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక పరిషత్ నాయకులు శేషగిరిరావు , వెంకటేశ్వర్లు, కాకొల్లు సురేష్, భాను, శ్రీరామ్, వెంకటకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ రాజుకు సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఇటీవల జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ -1గా పదవి బాధ్యతలు చేపట్టిన జి.రాజుని సిపిఐ నాయకులు మంగళవారం పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు. ఇటీవల కాలంలో పట్టణంలో మహిళలపై, విద్యార్థినులపై పోకిరిల వేధింపులు ఎక్కువయ్యాయని వాటిని నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని కోరారు. పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కషి చేస్తానని ఎస్ఐ హామీ ఇచ్చారు. సిపిఐ నాయకులు అంబోజీ శివాజీ, జూనెబోయిన శ్రీనివాసరావు, మా శెట్టి రమేష్ బాబు, మెటికల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

రాష్ట్ర పోటీలకు మోక్షిత్ ఎంపిక

ప్రజాశక్తి - నందిగామ, వీరులపాడు : నందిగామ నియోజకవర్గం పొన్నవరం గ్రామం ఏకత్వ పబ్లిక్ పాఠశాల విద్యార్థి మాధవ మోక్షిత్ గుప్తా రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అడపా నాగ సూర్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సింధూర అమరనేని మోక్షిత్వానికి పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింధూర మాట్లాడుతూ విద్యార్థి సమగ్ర అభివృద్ధికి చదువుతో పాటు ఆటలు కూడా చాలా అవసరమైనవి అని అన్నారు. ఈ సందర్భంగా స్కేటింగ్ శిక్షకులు చందుని పాఠశాల యాజమాన్యం, పాఠశాలలోని ఉపాధ్యాయ బందం, అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అమలు చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను గత ప్రభుత్వం మెమో నెంబర్ 12 14 ఇచ్చి ఆపిందని, పథకాల అమలుకు ఐదేళ్లుగా ఆందోళనలు చేపట్టినా పట్టించుకోలేదని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష కార్యదర్శులు పెండ్యాల వెంకటేశ్వరరావు, పల్లెకంటె వీరయ్య అన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం బోర్డును పని చేయించి పథకాలను అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా ప్రకటించి నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ 8న ఇబ్రహీంపట్నం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి, అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని బిల్డింగ్ వర్కర్స్ (సిఐటియు) జిల్లా కమిటీ నిర్ణయించింది. ఈ ఆందోళన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఇబ్రహీంపట్నం టౌన్ నాయకులు రాజా, బాజీ, వాసు, హుస్సేన్ వెంకయ్య పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎంఎల్‌సి ఓట్ల నమోదుకు తిప్పలు

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రస్తుతం పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటు వినియోగించు కునేందుకు తహతహలా డుతున్నారు. గత కొన్ని రోజులుగా, ఓటు హక్కుకై అభ్యర్థులు అర్జీలు చేస్తూ ఉన్నారు. ప్రభుత్వం పలు ఆంక్షలు విధించడంతో వాటిని పూర్తి చేసేందుకు అభ్యర్థులు పడే ప్రయాస అంతా ఇంతా కాదు. ఎంఎల్‌సి ఓటు నమోదుకు ఆ అభ్యర్థి సాధారణ ఓటర్ అయి ఉండాలి. ప్రభుత్వం గుర్తించిన యూనివర్సిటీలో డిగ్రీ పట్టా పొందాలి. వీటికి తోడు ఆధార్ తదితర ప్రూపులతో అర్జి చేయాల్సి ఉంటుంది. అర్జీకి సంబంధించిన నకళ్ళపై గెజిటెడ్ అధికారి సంతకం తప్పనిసరి. ఇలా చేసి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించాలి. ఇవన్నీ చేసేందుకు అభ్యర్థులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇంతా చేస్తే, తీరా స్థానిక తహశీల్దార్‌కు సమర్పించే సమయంలో ఇలా కాదంటూ, అడ్డగోలుగా తిరస్కరిస్తున్నట్లు అభ్యర్థులు వాపోతున్నారు. ఇప్పటికే అవకాశం ఉన్న అధికారి వద్ద సంతకాలు చేయిస్తే, అది సరిపోదంటూ, గంపలగూడెం తహశీల్దార్ కార్యాల యంలో తిర్కస్కరణ ఎదురవు తున్నట్లు సమాచారం. ఇప్పటికే పలువురు అధికారులు ఎమ్మెల్సీ అర్జీల నకళ్ళ (జిరాక్స్)లపై సంతకాలు చేయగా ఆ అధికారుల సంతకాలు కుదరదంటూ, తహశీల్దార్ తోసిపుచ్చారు. దీనితో కిందిస్థాయి అధికారులు ఆ సంతకాల కింద తహశీల్దార్ చెప్పిన అధికారులచే మరోసారి అప్డేషన్ చేయిస్తున్నారు. అంతేకాదు కేవలం ఎంపిడిఒ ఇఒ అండ్ పిఆర్‌డిలు మాత్రమే సంతకాలు చేయాలంటూ ఆదేశిస్తు న్నారు. దీనితో తహశీల్దార్ కార్యాలయానికి సంబంధించిన కిందిస్థాయి అధికారులు మొత్తం అతలాకుతలమవుతున్నారు. ఎక్కడ చూసినా ఎంఎల్‌సి అర్జీల పునరుద్ధరణ పనుల్లోనే నిమగ్నమయ్యారు.

దరఖాస్తులు పరిశీలిస్తున్న దృశ్యం

ఎక్సైజ్ దాడుల్లో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - గంపలగూడెం :

అమ్మిరెడ్డిగూడెం గ్రామంలో ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో అమ్మిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బత్తుల సామ్రాజ్యం అను మహిళను 7 మద్యం సీసాలతో (సుంకం చెల్లించిన మద్యం) అదుపులోకి తీసుకొని ఆమెపై కేసు నమోదైంది. ఈ దాడుల్లో ఎస్ఐలు సిహెచ్.వెంకట్ కుమార్, వి.కృష్ణవేణి, కానిస్టేబుల్స్ వీరబాబు, బాలకృష్ణ, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు. ఇఎస్‌టిఎఫ్ విజయవాడ వారు విసన్నపేట, వామకుంట్ల గ్రామాల్లో దాడులు చేయగా విస్సన్నపేట గ్రామంలో నామ వెంకటేశ్వరరావు అను వ్యక్తి 22 మద్యం సీసాలతో (ఆంధ్రప్రదేశ్ మద్యం) పట్టుబడ్డాడు. వారు వామకుంట్ల గ్రామంలో బండి వెంకటేశ్వరరావు అను వ్యక్తిని 10 మద్యం (తెలంగాణ మద్యం) సీసాలతో అరెస్ట్ చేసి ఇరువురిని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, తిరువూరులో అప్పజెప్పగా వారిపై కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో సిఐ వి.వి.వి.ఎస్.ఎన్.వర్మ, ఎస్ఐ శేఖర్ బాబు, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కానిస్టేబుల్స్ ఎన్.గోపి, జి.వాసు, ఎం.శివదుర్గ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వర్మ మాట్లాడుతూ తిరువూరు, విస్సన్నపేట, ఎ.కొండూరు, గంపలగూడెం

మండలాల్లో ఎవరైనా నాటుసారా తయారుచేసినా, రవాణా చేసినా, అమ్మినా అరెస్ట్ చేసి, వారిపై కేసులు నమోదు చేసి జైలుకి పంపిస్తామని, అదేపనిగా సారా అమ్మితే వారిపై పీడీ చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు. తెలంగాణ మద్యం అమ్మినా, బెల్టుషాపులు నిర్వహించినా వారిపై కూడా కేసులు నమోదు చేసి, బైండోవర్ చేస్తామని, మరలా నేరం చేస్తే జైలుకి పంపించడంతో పాటు సత్ప్రవర్తన ఉల్లంఘనకు ఫైన్ కట్టిస్తామని తెలిపారు. పై నేరాల సమాచారం 9440902463 నెంబరుకు ఫోన్ చేసి తెలపాలన్నారు.

18న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - చందర్లపాడు : ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలకు జిఒలు విడుదల చేయాలని సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు కోరారు. ఈ మేరకు మండలంలోని చందర్లపాడు, చింతలపాడు పిహెచ్‌సిలలో డాక్టర్ వి.పద్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతలపాడు పిహెచ్‌సి నుంచి సిఐటియు మండల అధ్యక్షురాలు కమల, ఆశా వర్కర్లు కె.భారతి, డి.రత్నకుమారి, జి.అన్నపూర్ణ చందర్లపాడు పిహెచ్‌సి నుండి వి.మేరీ, ఈశ్వరమ్మ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధికారికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

గౌరవరం పంచాయతీలో గ్రామాల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గ్రామాల పరిశీలన కార్యక్రమం మండలంలోని గౌరవరం గ్రామ పంచాయతీలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జి.నితిన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలలో అంగన్వాడీ కేంద్రాలు, సబ్ సెంటర్స్, ఎస్‌డబ్ల్యూపిసి షేడ్స్, వాటర్ ట్యాంక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు, సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.సంక్రాంత్, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నేడు యుటిఎఫ్ మండల నూతన కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం యుటిఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశం విసన్నపేట యుటిఎఫ్ భవనంలో బుధవారం సాయంత్రం జరుగనుంది. మండల పరిధిలోని యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కె.చైతన్య కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మీ, గ్రామ సర్పంచ్ మారపోగు నాగమణి, గ్రామ నాయకులు గొట్టేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డయ్య), శ్రీనివాసరెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి కాంతారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉషారాణి, పిపిసి స్టాఫ్, రైతులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పి ధరలకే మద్యం అమ్మాలి

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాల వారు ఎంఆర్‌పి ధరలకే అమ్మాలని మైలవరం ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ అన్నారు. మైలవరం మండల పరిధిలోని మద్యం దుకాణాల లైసెన్సు దారులతో మంగళవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తికి మూడు బాటిల్స్ కంటే మించి ఇవ్వరాదని, 21 వయసులోపు వారికి మద్యం అమ్మ రాదని, అనధికారిక మద్యం అమ్మకాలు, బెల్ట్ షాపులు నిర్వహించరాదని సూచించారు. మద్యం షాపుల వద్ద ఎంఆర్పి ధరల పట్టికను ఉంచాలని, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే మొదటి జరిమానా కింద రూ.5 లక్షలు, రెండవ సారయితే లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, మద్యం షాపుల నిర్వాహకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రణాళికలు పక్కాగా రూపొందించేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని జెడ్పీ మీటింగ్ హాలులో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయుటపై జడ్పీ ఆధ్వర్యంలో టీ.ఓ.టి.లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్యము, వీధి దీపాలు, మంచినీటి సరఫరా, రహదారులు, కల్వర్టులు, వంతెనలు ఏర్పాట్లు, ఆరోగ్యం, విద్య, సంక్షేమం, వ్యవసాయం తదితర కార్యక్రమాలను క్షుణ్ణంగా గమనించి ప్రజలకు ఏమేమి అవసరాలు ఉన్నాయో వాటికి సంబంధించి పక్కాగా ముసాయిదా అభివద్ధి ప్రణాళికను తయారు చేయాల్సి ఉందన్నారు.ఒక షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించి ప్రజల అవసరాలను గుర్తించాలన్నారు. ప్రతి కార్యక్రమాన్ని నాణ్యత ప్రమాణాలతో అర్థం చేసుకొని ప్రజల అవసరాలను దష్టిలో పెట్టుకొని సమస్యల పరిష్కారానికి ఒక దిక్సూచి లాగా పనిచేసే విధంగా రూపొందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, 15 ఆర్థిక సంఘం నిధులు వాటి వినియోగంపై అవగాహన పెంపొందించుకుని ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఇందులో సర్పంచులు, వార్డు సభ్యులు తదితర ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములను చేసి వారికి కూడా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొవ్వ ఈవోపిఆర్‌డి శ్రీ కష్ణ పరమాత్మ, జడ్పీ ఉప కార్యనిర్వహణ అధికారి ఆనందకుమార్, విజయవాడ ఎస్ఐఆర్‌డి సంయుక్త సంచాలకులు శ్రీదేవి పాల్గొన్నారు.

పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రంలో గుంతలు లేని రహదారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా కషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్లో ఆర్అండ్‌బి అధికారులు, గుత్తేదారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమం గురించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమం వేగవంతం చేయాలని, పనులు సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. పనులు చేసిన గుత్తేదారులకు బిల్లులు త్వరగా వచ్చేలా కషి చేస్తామన్నారు. అధికారులు కూడా గుత్తేదారుల బిల్లులు ఆపవద్దని సూచించారు. గుత్తేదారులకు బిల్లులు చెల్లింపుల్లో సిఎఫ్ఎంఎస్ సమస్యలు వస్తే వాటిని పరిష్కరించడానికి కషి చేస్తామన్నారు. బిల్లుల కోసం కాంట్రాక్టర్లను అధికారుల చుట్టూ తిప్పుకోవద్దని, పనులకు సంబంధించిన అగ్రిమెంట్ నిబంధనల మేరకు నాణ్యతగా పనులు చేయాలని, పనుల నాణ్యతలో రాజీ పడవద్దని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆర్అండ్‌బి అధికారి ఎస్ లోకేష్ డీఈలు ఎస్.సంగీత, డి.బలరాం, ఎం.రమేష్, పలువురు గుత్తేదారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి : ఎఇ

ప్రజాశక్తి-గుడివాడ: మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా గుడివాడ రూరల్ మండలంలోని రామనపూడి హౌసింగ్ లేఅవుట్‌లో నిర్మిస్తున్న ఇల్లు త్వరితగతిన పూర్తి చేయాలని గుడివాడ డివిజన్ హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుమ్మడి రత్నశ్రీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామనపూడి హౌసింగ్ లే అవుట్‌ను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమంలో భాగంగా గహ నిర్మాణ లబ్ధిదారులు తమ ఇళ్లను వచ్చే ఏడాది మార్చి 31 లోపు పూర్తి చేయాలన్నారు. లే అవుట్‌లో మౌలిక వసతులను అభివద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ లైన్ డిపార్ట్మెంట్స్ ద్వారా ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందన్నారు. లబ్ధిదారులకు మీ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ సబ్ డివిజన్ హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం.రామోజీనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ హాస్టళ్ల నిర్వహణకు దరఖాస్తులు

సమగ్ర శిక్షా అడిషినల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

సమగ్ర శిక్షా, అమరావతి, విజయవాడ, రాష్ట్ర పథక సంచాలకులు ఆదేశముల ననుసరించి కష్ణా జిల్లాలో 25 మండలములలో వలస వెళ్లిన తల్లిదండ్రుల పిల్లలకు సీజనల్ హాస్టళ్లు నిర్వహించడానికి రిజిష్టర్ కాబడిన స్వచ్ఛంధ సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్షా జిల్లా అడిషినల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ కె.రాములు నాయక్ తెలిపారు. జిల్లాకు మొత్తము 26 సీజనల్ హాస్టళ్లు మంజూరు చేయబడినవని. వీటిని నిర్వహించుటకు అనుబంధ శాఖలైన (ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, స్వయం సహాయక సంఘాలు, మరియు రిజిష్టర్ కాబడిన స్వచ్ఛంధ సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల వారు వారి ప్రాజెక్ట్ డైరెక్టరు వారి అనుమతితో దరఖాస్తు చేయకన్నారు. అనుబంధ శాఖల వారు వారి యొక్క వ్రాత పూర్వక దరఖాస్తును మెయిల్ ద్వారా గాని లెటర్ ద్వారా గాని తెలియపర్చలన్నారు. స్వచ్ఛంధ సంస్థల వారు వారి సంఘము సొసైటీ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1860 ద్వారా గుర్తింపు పొంది మూడు సం?ల అనుభవము కలిగి ఉండాలన్నారు. స్వచ్ఛంధ సంస్థలు గత మూడు సంవత్సరాల ఆడిట్ కాపీలు సంస్థ బైలా, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,దర్పన్ ఐడితో కూడిన ప్రపోజలు మచిలీపట్నం సమగ్ర శిక్షా వారి కార్యాలయములో ఈ నెల 8 తేదీ సాయంత్రం 5 గంటల్లోపుగా సమర్పించాలన్నారు. పూర్తి వివరాల కోసం ఎఎల్ఎస్ కో-ఆర్డినేటర్ సెల్ నెంబర్ 8106653305ను సంప్రదించాలన్నారు.

వంతెన ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండలం నరసింహాపురం గ్రామ సమీపంలో లింగన్నకోడు మీడియం డ్రైనేజీపై నూతనంగా నిర్మించిన వంతెనను మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్, స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సమయంలో ఇచ్చిన నిధులు రూ.18.40 లక్షలు, ఎంపీ వల్లభనేని బాలశౌరి ఇచ్చిన నిధులు రూ.25 లక్షలతో ఈ వంతెన నిర్మించారు. ఈ సందర్భంగా రైతుల అవసరాల కోసం ఇచ్చిన హామీలన్ని తప్పక నెరవేరుస్తామని ఎంపి హామీ ఇచ్చారు.

కళాకారులకు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : పేద కళాకారులను ఆదుకునేందుకు జీవితకాలం ఒక కళాకారుడికి పింఛను అందించేందుకు ముందుకు వచ్చిన కొలుసు రాజా(పల్లెబాట) గొప్ప వ్యక్తిత్వం కల్గిన వ్యక్తి అని పట్టణ కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు నెరుసు చింతయ్య అన్నారు. మంగళవారం స్థానిక నీలామహల్ రోడ్డులోని కళాకారుల సంఘం కార్యాలయంలో నెలవారి కళాకారులకు అందించే పింఛన్లలను కొలుసు రాజా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు నెరుసు చింతయ్య మాట్లాడుతూ మంచి మనసున్న వ్యక్తి రాజా అన్నారు. గుడివాడలో ఎవరికైనా అన్యాయం జరిగితే ముందుండి న్యాయం చేసే వరకు పోరాడే వ్యక్తి నేడు కళాకారులకు తన వంతు సహాయంగా ఒక వ్యక్తికి జీవితకాలం పింఛన్లు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం రాజాను కళాకారులు దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు స్వామిదాసు, సంఘ అధ్యక్షుడు కొడాలి రాజా, కార్యదర్శి గాజులపల్లి కొండయ్య, సభ్యులు కోటేశ్వరి, బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-నాగాయలంక: నాగాయలంక మండలం పర్ర చివర గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బొండాడ గ్రూప్స్ కంపెనీ అధినేత డాక్టర్ బొండాడ రాఘవేంద్రరావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పేద వృద్ధులకు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు నరేంద్ర బృందం పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని అవనిగడ్డ శాసన సభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. మొత్తం 550 మందిని పరీక్షించి 400 మందికి కళ్లజోళ్లను ఈ నెల 29న శ్రీరామ పాద క్షేత్రము వద్ద అందజేయనున్నట్లు బొండాడ గ్రూప్ ప్రతినిధి డాక్టర్ వంగర శేషగిరి తెలిపారు.

పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గీతాబాయి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఎన్సీడీ సర్వే ఖచ్చితంగా జరగాలని, ఇనిస్ట్యూషనల్ డెలివరీలు తప్పనిసరిగా జరిగేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ నాయక్, యస్ అనురాధ, సూపర్వైజర్ తాతినేని వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం శ్మశానవాటిక అభివృద్ధికి శ్రీకారం

ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక పెద్ద మస్జిద్ ఎదుట ముస్లిం శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు మచిలీపట్నం ఎంపీ వల్లనేని బాలశౌరి శ్రీకారం చుట్టారు. మంగళవారం స్మశానంలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.15 లక్షలతో బహుళ ప్రయోజిత సామాజిక భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అతిథులుగా విచ్చేసి నూతన భవన భూమి పూజలో భాగస్వాములు అయ్యారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, పంచాయతీ రాజ్ డీఈ పగడాల సురేష్ బాబు, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, మస్జిద్ కమిటీ అధ్యక్షులు షేక్ నసీంఘోరీ, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, సీనియర్ నాయకులు కోనేరు బలరాం తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - వత్సవాయి : రైతులు వారి పొలాలపై సమస్యలు ఉంటే గ్రామ సభల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎస్.నరసింహారావు అన్నారు. మండలంలోని దేశ్‌పాలెం గ్రామంలో గ్రామ సేవలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వారి పొలాలకు సంబంధించిన పాస్‌బుక్‌లు గాని, అడంగల్ గాని, టైటిల్ డీడ్ గాని, సర్వే నంబర్లు తప్పులు పడినా, పేర్లు తప్పు పడినా ఈ గ్రామ సభల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నారాయణ ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్, ప్రభు కుమార్ రైతులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రానికి తాళం

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయిలో రైతు భరోసా కేంద్రం తాళం వేసి ఉండటంతో పలు సమస్యలపై రైతు భరోసా కేంద్రానికి వచ్చిన రైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. మండల కేంద్రంలో 12 వేలకు పైగా జనాభా కలిగి ఉన్నారు. 3వేల మందికి పైగా రైతులు కౌలు రైతులున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొంతమంది రైతులు నష్టపరిహారం రాక ఎప్పుడొస్తాయని అడగటానికి వచ్చిన రైతులు కార్యాలయానికి తాళం వేసి ఉండటంతో నిరాశకు గురవుతున్నారు. అధికారులు ఎప్పుడు వచ్చినా ఉండటం లేదని అదేమంటే ఫీల్డ్‌లో ఉన్నామని చెబుతున్నారని ఆగ్రహం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతు భరోసా కేంద్రం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మద్దతు ధరకే ధాన్యం అమ్ముకోండి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని కోకిలంపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో వరి కోతలు జరుగుతున్నందున రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో కనీస మద్దతు ధరకు ధాన్యం అమ్ముకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.పద్మ రైతులకు విజ్ఞప్తి చేశారు. ధాన్యం ప్రభుత్వానికి అమ్మాలనుకునే రైతులు కనీస నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉండేలా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలోని సిబ్బందికి తెలియచేస్తే ధాన్యం ఎప్పుడు తీసుకురావాలో షెడ్యూల్ ఇస్తారని చెప్పారు. పిపిసి టెక్నికల్ అసిస్టెంట్ తేమ శాతం, కనీస నాణ్యత ప్రమాణాలు చూస్తారని, రైతుకు బయట మార్కెట్లో కనీస మద్దతు ధర కన్నా ఎక్కువ ధర లభించినట్లయితే రైతు బయట అమ్ముకోవచ్చని ఎఒ తెలిపారు. ఆర్ఎస్‌కె సిబ్బంది బయట ధాన్యం అమ్ముకున్న రైతుల వివరాలను ఓపెన్ మార్కెట్ సేల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యృమంలో ఆర్ఎస్‌కె సిబ్బంది బి.కృష్ణ కుమారి, కె.భాగ్యలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

రెండు వేల వ్యాసాల క్లబ్‌లో రాం ప్రదీప్

ప్రజాశక్తి - తిరువూరు : వివిధ అంశాలపై వ్యాసాలు రాసిన అతికొద్ది మంది రచయితలలో ఒకరిగా(తెలుగు రాష్ట్రాలలో) తిరువూరుకు చెందిన జన విజ్ఞానవేదిక ప్రతినిధి ఎం.రాంప్రదీప్ అరుదైన ఘనత సాధించారు. మంగళవారం ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు చిత్త రంజన్ దాస్‌పై రాసిన వ్యాసంతో ఆయన రెండు వేల వ్యాసాలు రాసిన వారి జాబితాలో చేరారు. ప్రస్తుతం తిరువూరు మండలం, గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాం ప్రదీప్ ఇప్పటి వరకు 6 పుస్తకాలు, వందకుపైగా పుస్తక సమీక్షలు, మరికొన్ని కథలు రాశారు. ఆయన వ్యాసాల్లో ప్రతిజ్ఞ చేద్దాం, మతం మతానికి ప్రత్యామ్నాయం కాదు, మరో సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమం అవసరం, మనిషిని మనిషిగా చూసేదే అంబేద్కరిజం, నాస్తికత్వమూ మత స్వేచ్ఛ వంటి వ్యాసాలు అత్యంత ప్రజాదరణ పొందాయి. ఆయన ఎక్కువగా శాస్త్రీయ దృక్పథం, అణగారిన వర్గాల వారి హక్కులు, ప్రజాస్వామ్య విలువలు వంటి తదితర అంశాలపై వ్యాసాలు రాశారు. ప్రముఖ వెబ్‌సైట్‌లో కూడా రాంప్రదీప్ వ్యాసాలు ప్రచురింపబడటం విశేషం.

ఆస్పత్రిలో పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - మైలవరం : ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ సూపరిటెండెంట్ జయప్రకాష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ వర్కర్స్ పనిభారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది కొరత ఉందని వెంటనే సిబ్బందిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లుగా పిఎఫ్ జమ చేయడం లేదని పెండింగ్‌లో ఉన్న పిఎఫ్‌ను వెంటనే విడుదల చేయాలని కనీస వేతనం 20 వేలివ్వాలని, ఇఎస్ఐ సౌకర్యం అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం ప్రభుత్వ ఆస్పటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంట శ్రీనివాసరావు, వి.రూతమ్మ, వి.రమేష్, సిహెచ్.పెద్ద తిరుపతమ్మ, కె.శర్మ, ఇ,మేరీ, సిహెచ్.అనసూయమ్మ, పి.రామయ్య, తేరేజమ్మ పాల్గొన్నారు.

మైలవరం ప్రభుత్వాసుపత్రిలో జయప్రకాష్‌కు వినతి పత్రం అందజేస్తున్న సుధాకర్ శానిటేషన్ సిబ్బంది

ఆశా వర్కర్లను వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - నందిగామ : లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మధ్యాహ్నం ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ లింగాలపాడు పిహెచ్‌సి పరిధిలో అంబారుపేట వెల్‌నెస్ సెంటర్లో వనజ నాగమణి అనే ఆశ వర్కర్లు 16 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని ఐదు సంవత్సరాల నుండి అంబారుపేట ఎఎన్ఎం ఎస్.విజయ్ కుమారి ఆశా వర్కర్లను వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా వెంటనే ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేసి పూర్తి విచారణ జరిపి సంబంధిత ఎఎన్ఎంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అక్టోబర్ 18న తర్వాత ఏ రోజు నుంచైనా అయినా లింగాలపాడు పిహెచ్‌సి పరిధిలోని ఆశాలు తమ విధులు బహిష్కరించి ఆందోళన చేస్తారని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కటారపు గోపాల్ మరియు సిఐటియు నాయకులు కరి వెంకటేశ్వరరావు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు వనజ, తిరుమల దేవి, నాగమణి,కవిత పాల్గొన్నారు.

విసన్నపేట : ఈ నెల 18వ తారీకు ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ విజయవాడలో జరుగుతున్న ధర్నాని జయప్రదం చేయాలని కోరుతూ విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి పిహెచ్‌సిలో ఆశ వర్కర్లు తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గతంలో అధికారులతో జరిగిన చర్చలను అమలు చేయాలని ప్రధానంగా ఆశా వర్కర్స్‌కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చనిపోయిన ఆశ వర్కర్లకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని ఆశ వర్కర్స్‌కు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు నక్క తిరుపతమ్మ ప్రమీల కల్పన జయ శ్రీ మేరీ పుష్ప దుర్గా శైలజ నాగమణి, రాణి, నాగమణి పాల్గొన్నారు.

నందిగామ మండలం లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి పిహెచ్‌సి వద్ద ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లు

ట్రూ అప్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : అదనపు ఇంధన ఛార్జీల పేరిట విద్యుత్ వినియోగదారులపై మోపిన ట్రూ అప్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని జగ్గయ్యపేట సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని మంగళవారం డిపో సెంటర్‌లో గల విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజి, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ అదనపు ఇందనం ఛార్జీల పేరిట ట్రూ అప్ భారం ప్రతిపాదిస్తూ మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు నోటిఫికేషన్లు జారీ చేయడం అన్యాయం అన్నారు. ఇటీవల వేసిన 6,072 కోట్ల ట్రూ అప్ భారం ఇంకా అమలులోకి రాకముందే అంతకు రెట్టింపు భారాన్ని అదనంగా ప్రజలపై మోపడం దారుణం అన్నారు. మొత్తం కలిపి ప్రజలపై రూ.17 వేల కోట్లు భారం మోపడం శోచనీయమన్నారు. దీని ప్రకారం యూనిట్ విద్యుత్‌కు గరిష్ఠంగా రెండున్నర రూపాయలు అదనంగా చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో విద్యుత్ ఛార్జీలను పెంచమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను దారుణంగా మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు మా శెట్టి రమేష్ బాబు, పోతుపాక వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మహమ్మద్ అసదుల్లా, సిపిఐ నాయకులు భోగ్యం నాగులు, మెటికల శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైకోర్టు ఎజిపిగా యువ న్యాయవాది రత్న

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని బూదవాడ గ్రామానికి చెందిన యువ న్యాయవాది మూడవత్ రత్నను హైకోర్టులో లా ఆఫీసర్ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు)గా ఎపి ప్రభుత్వ న్యాయ కార్యదర్శి నియమించారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక దేవుని చెరువులో మాదాసి రావులమ్మ అనారోగ్యంతో మంగళవారం మతి చెందింది. మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ రావులమ్మ మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మట్టి ఖర్చులు నిమిత్తం రూ.5వేలను అందజేశారు.

అదుపుతప్పి కాల్వలోకి దూసుకెళ్లిన ఆటో

ప్రజాశక్తి - వత్సవాయి : ఆటో అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన సంఘటన మండలంలోని మక్కపేట గ్రామం పరిధిలో చోటుచేసుకుంది. సమాచారం మేరకు పెనుగంచిప్రోలు నుంచి మక్కపేట వైపు వస్తున్న ఆటో మక్కపేట పెనుగంచిప్రోలు గ్రామాల పరిధిలో ఘాట్ వద్ద ఓవర్టేక్ చేయటంతో అదుపు తప్పి కాల్వలోకి దూసుకెళ్లింది. ఆటోలోని ప్రయాణికులకు స్వల్పగాయాలయ్యాయి. వాహనదారులు కొందరు ఆటోలోని ప్రయాణికులను సురక్షితంగా రోడ్డుపైకి చేర్చారు.

అక్రమ ఇసుక స్వాధీనం

ప్రజాశక్తి - తిరువూరు : అక్రమంగా నిల్వవుంచిన ఉచిత ఇసుకను ఆర్ డిఓ కె.మాధురి మంగళ వారం సీజ్ చేశారు. తిరువూరు బైపాస్ రోడ్డులోని ఇండేన్ పెట్రోల్ బంక్ పక్కన నిల్వ వుంచిన సుమారు 50 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక దుబ్బును రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి ఉచిత ఇసుకకు అనుమతి ఇస్తే డంపు చేసి అమ్మటం చట్ట రీత్యా నేరమని చెప్పారు. ఇసుక నిల్వ చేసిన వారి వివరాలు సేకరించి చర్యలు తీసుకో వాలని ఆర్ డిఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు.

గైర్హాజరైతే క్రమశిక్షణా చర్యలు : డిఇఒ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ముందస్తు సమాచారం లేకుండా సమావేశాలకు దరహాజరైతే క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ అధికారి ఎవిజె రామారావు మండల విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ సమావేశ హాలులో జిల్లాలోని ఉప,మండల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖలో అమలు అవుతున్న వివిధ అంశాలపై మండలాల వారీగా సమీక్షా చేస్తుండగా పలు మండలాల మండల విద్యాశాఖ అధికారులు గైర్హాజరు అవడంతో జిల్లా విద్య శాఖ అధికారి పై విధంగా వ్యాఖ్యానించారు.అలాగే సమావేశాలకు హాజరు అయ్యేటప్పుడు పూర్తి సమగ్ర సమాచారంతో హాజరు కావాలని ఆదేశించారు.అసంపూర్తి సమాచారంతో ఎది పడితే అది తప్పుడు లెక్కలు చెప్పొద్దని సూచించారు.అలా చెబితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.అలాగే అపార్ నమోదు చాలా మండలాలు వెనుకబడి ఉన్నాయని ఇందుకు కారణాలు తెలపాలని అడగగా జిల్లాలో పలు చోట్ల కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల వివరాలు ఇవ్వడానికి సహకరించడం లేదని డిఇఒ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన డిఇఒ విద్యాశాఖ అనుమతులు ఇస్తేనే పాఠశాలలు ఏర్పాటు చేసుకుంటారని ఇందులో అలాంటిది వారు మీకు సహకరించక పోవడం ఏమిటి ఆయా యాజమాన్యాలతో నేను మాట్లాడతానని ఇక పై ఆపార్ డేటా సేకరణ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం 63 శాతం ఉన్న డేటా సేకరణ బుధవారం నాటికి 75 శాతానికి పెరగాలన్నారు.ఆ విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సహాయ సంచాలకులు వి.మనోహర్ నాయక్, డిసిఇ బి కార్యదర్శి షేక్ జాన్ సాహెబ్, ఉప విద్యాశాఖాధికారులు ఐ.పద్మరాణి, బి.శేఖర్ సింగ్ పాల్గొన్నారు.

దాళ్వాకు నీరు విడుదల చేయాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి: బంటుమిల్లిలోని గుండాబత్తుల ఆంజనేయులు భవనంలో రైతు సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష రైతు సంఘం సమావేశం కైలా రాము ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల నుండి రైతులు హాజరయ్యారు. దాళ్వా పంటకు నీరు విడుదల చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, వెంట్రపాటి సురేష్, ఎర్రా రమేష్, పుప్పాల నరసింహారావు, మాజేటి శివ శ్రీనివాసరావు, సుంకర మారయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తూరి క్షమాపణలు చెప్పాలి : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

తెలుగువారు తమిళనాడులోని అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి వచ్చారని బిజెపి నాయకురాలు కస్తూరి చేసిన వ్యాఖ్యలు తెలుగుజాతికి తీవ్ర అవమానకరం అని బుద్ధ ప్రసాద్ మండిపడ్డారు. మంగళవారం అవనిగడ్డలోని ఆయన కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడారు తమిళనాడును ఏలిన వారు తెలుగువారని, రాని మంగమ్మ మధురను పాలించారని విజయనగర సామ్రాజ్యంలో శ్రీకృష్ణదేవరాయల పాలన కింద నేటి ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక కేరళ ఉండేవన్నారు. ఆయా ప్రాంతాలు తెలుగు ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలు కాబట్టి రాయలవారు రాజభాషగా తెలుగును అమలు చేశారని గుర్తు చేశారు. మధుర తంజావూర్ ముదుకోట ప్రాంతాలను నాయక రాజులు పరిపాలించి తెలుగును పరిపాలన భాషగా అమలు చేశారని గుర్తు చేశారు. శాతవాహన సామ్రాజ్యం గౌతమీపుత్ర శాతకర్ణి పరిపాలనలోనూ తెలుగువారి పరిపాలనలోనూ ఉండేదన్నారు. తెలుగు వారు తమిళనాడులో పరిపాలించారు కానీ అక్కడ అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి వెళ్లలేదని నటి కస్తూరి గ్రహించాలని హితవు పలికారు. చరిత్ర తెలియకుండా మాట్లాడవద్దని బుద్ధ ప్రసాద్ సూచించారు.

యుటిఎఫ్ జిల్లా మహాసభ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం: ఈ నెల 9, 10 తేదీల్లో గన్నవరంలో జరిగే యుటిఎఫ్ కృష్ణాజిల్లా మహాసభల బ్రోచర్లను మంగళవారం మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ఆవిష్కరించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయ సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తున్న ఘనత యుటిఎఫ్ దే అని బి.ఎన్.ఆర్ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాటం చేస్తున్నామన్నారు. పాత పెన్షన్ కి విధానం అమలయ్యే వరకు పోరాటం సాగుతూనే ఉంటుందన్నారు. ఉపాధ్యాయులంతా సంఘటితమై ప్రభుత్వ విధానాలపై ఉద్యమం చేయాలన్నారు. వచ్చే మార్చిలో జరిగే కృష్ణ గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మరిది వరప్రసాద్, గొట్టం రవి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

రూ.16.60 లక్షలతో నిర్మించిన రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలోని తొమ్మిదవ వార్డులో ఎంపీ లాడ్స్ నిధులు రూ.16.60 లక్షలతో నూతనంగా నిర్మించిన నాలుగు సీసీ రోడ్లను మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాజీ ఎంపీ కనకమెడల రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామాల మధ్య కనెక్టివిటీ అన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మచిలీపట్నం రేపల్లె లైన్ సర్వేకు ఆర్డర్ వచ్చిందని రానున్న ఒకటి రెండు ఏళ్లలో రైల్వే లైన్ సాగిస్తామని నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, ఎంపీపీ తుంగల సుమతీదేవి, మాజీ ఎంపీపీ వన్నె కనకదుర్గ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలంలో ఆగస్టులో సంభవించిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఉచితంగా మినుములు, పెసలు, మొక్కజొన్న తదితర విత్తనాలను వెంటనే అందించి ఆదుకోవాలని ఏపీ కౌలురైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు కోరారు. నవంబర్ నెలాఖరికి వరి కోతలకు రైతులు సిద్ధమవుతున్నారని, వరి పంట దెబ్బతిని ఇప్పటికే రైతులు అప్పుల పాలయ్యారని తెలిపారు. వరి పంట దెబ్బతిన్న రైతులకు, కౌలు రైతులకు సకాలంలో విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా మండలంలో అన్ని గ్రామాలకు ఉచితంగా సరఫరా చేయాలని కోరారు.

టిజిటి పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం పిఎమ్ శ్రీ కేంద్రీయ విద్యాలయ లో ఒప్పంద ప్రాతిపదికన టీజీటీ లెక్కలు, ఇంగ్లీష్, సంస్కృతం పోస్టులకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మహ్మద్ ఆసిఫ్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు ఈ నెల 8 వ తేదీన విద్యాలయ లో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకూ జరిగే ఇంటర్వ్యూ కు వారి విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు విద్యాలయ కార్యాలయంను సంప్రదించాలని లేదా విద్యాలయ వెబ్‌సైట్ ను పరిశీలించాలని కోరారు.

ఇంజినీరింగ్ పనుల్లో అలసత్వం వద్దు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): నిధులు మంజూరై అందుబాటులో ఉన్నప్పటికీ పనులు చేపట్టకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇకపై ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ శాఖల్లో మంజూరైన ఇంజనీరింగ్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ లాడ్స్,ఉపాధి హామీ, సిఎస్ఆర్, జిల్లా గనుల నిధులు, పి ఎం జి ఎస్ వై జలజీవన్ మిషన్ కింద పలు రహదారులు షెడ్ల నిర్మాణం మంచినీటి పథకాల నిర్మాణం వంటి ఇంజనీరింగ్ పనుల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ పనులు పురోగతిలో చాలా వెనకబడి ఉన్నాయన్నారు. ఇకపై ప్రతి మంగళవారం ఇంజనీరింగ్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశాలకు ఏఈలను కూడా పిలవాలని, పనులు ముమ్మరంగా చేపట్టి అనుకున్న లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా ఇప్పటికే మంజూరైన పనులకు సంబంధించి టెండర్లను పిలవడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రశ్నిస్తూ వెంటనే టెండర్లు పిలిచి పనులు అప్పగించి ప్రారంభమయ్యేలా కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఇంజనీరింగ్ అధికారులు అందరూ తగినంత శ్రద్ధ వహించాలన్నారు.నిధులు మంజూరై అందుబాటులో ఉన్నప్పటికీ పనులు చేపట్టకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇకపై ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.పల్లె పండుగలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద సిమెంటు రోడ్లు, తారు రోడ్ల నిర్మాణం కోసం జిల్లాలో 1958 పనులు మంజూరు కాగా 742 పనులు మొదలయ్యాయని 19 పనులు పూర్తయ్యాయని మిగిలిన పనులు కూడా వెంటనే ప్రారంభించాలన్నారు.

డిఎస్‌సి ఉచిత శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి-గుంటూరు

డిఎస్‌సి-2024 రిక్రూట్‌మెంట్‌కు ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్షలకు అర్హులైన బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బిసి స్టడీసర్కిల్ డైరెక్టర్ కె.మయూరి ఒక ప్రకటనలో తెలిపారు. 200 మందికి రెండు నెలలపాటు ఉచిత శిక్షణ, స్టైఫండ్, స్టడీ మెటీరియల్ ఇస్తామన్నారు. టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు మాత్రమే శిక్షణకు అర్హులని తెలిపారు. గతంలో ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. అభ్యర్థులు బయోడేటా, టెన్త్, టిడిసి/బిఇడి మార్కుల లిస్టు, టెట్ మార్కుల లిస్టు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం(తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.1లక్ష లోపు ఉండాలి), ఆధార్, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు జత చేసి ఈనెల 10వ తేదీలోగా గుంటూరు, రాజాగారి తోటలోని బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 0863-2358071 నంబర్లో సంప్రదించాలన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోండి : సిపిఎం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: సిపిఎం తోట్లవల్లూరు మండల మహాసభ వల్లూరుపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు చింతకుంట రాజారావు జెండా ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీలను ప్రజల పైన మోపడానికి సిద్ధంగా ఉందని, రూ.ఆరు వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపడానికి సన్నాహాలు చేస్తుందని ఇది ప్రజల జీవనోపాధి మీద ప్రభావం చూపుతుందని చెప్పారు.

మండల కన్వీనర్‌గా వెంకటసుబ్బారావు

అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా గుడిసె వెంకటసుబ్బారావు, మండల కమిటీ సభ్యులుగా తెల్లాకుల బాజీ బాబు, ఏమినేని లెనిన్, ఖమ్మం కొండలు, ఒంద్రు నాగేశ్వరరావు, అంబటి శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోసూరు శివ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు మండల మహాసభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

కోర్టు భవన సముదాయం వద్ద ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఓట్ల నమోదు శిబిరంలో ఐలు నేతలు

ఐలు ఆధ్వర్యాన ఎంఎల్‌సి ఓట్ల నమోదు శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలకు ఓట్ల నమోదు శిబిరాన్ని మంగళవారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) కృష్ణాజిల్లా, విజయవాడ నగర కమిటీల ఆధ్వర్యంలో విజయవాడ కోర్టు భవన సముదాయం వద్ద ఏర్పాటు చేశారు. ఓట్ల నమోదు ప్రక్రియను నిర్వహించారు. గ్రాడ్యుయేట్లకు సూచనలు, సలహాలు ఇస్తూ ఫారమ్-18 ద్వారా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా ఓట్ల నమోదు ప్రక్రియను పలువురు న్యాయవాదులు వివరిస్తూ ఫారాలను పూర్తిచేసినట్లు ఐలు కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి సంపర శ్రీనివాసరావు తెలిపారు. ఐలు ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్ (ఎస్ఆర్‌పి) ఓటరు నమోదు శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సుధాకర్, నగర అధ్యక్ష కార్యదర్శులు సివి సుబ్రహ్మణ్యేశ్వరరావు, వి.రాజారత్నం, నాయకులు సప్పా రమేష్, శ్యామ్‌బాబు, కోటబాబు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా బజార్ల ఏర్పాటుకు సహకారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేయబోయే డ్వాక్రా బజార్‌కి తన సహ కారం అందిస్తానని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. గురునానక్

కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గ్రామీణ డ్వాక్రా స్టేట్ కమిటీ అధ్యక్షురాలు కోట దేవికి దేవి ఎంపి కేశినేని శివనాథ్‌ను కలిశారు. డ్వాక్రా బజార్ల ఏర్పాటుకి సహకారం అందించాల్సిందిగా కోరారు. తా ము తయారు చేసిన పిండివంటలు, పచ్చళ్ల చూపించారు. టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, డ్వాక్రా సం ఘం సభ్యులు సాయి చౌదరి, సి.హెచ్.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో మురళికి ఎంపి అభినందన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో 20వ ర్యాంకును గంగవరపు మురళీమోహనరావు సాధించడం అభినందనీయమని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అభినందించారు. మంగళవారం ఎంపి చిన్నిని గంగవరపు మురళి కలిసి టిడిపి సభ్యత్వ నమోదు విష యాలను వివరిం చారు. ఎంఎల్‌సి ఎన్ని కలకు సంబంధించి పట్టభద్రుల నమోదు విషయంలో 500కు పైగా అభ్యర్థులను తాము కలసి నమోదు చేయించినట్లు మురళి ఎంపికి తెలిపారు. దానికి సంబంధించిన రికార్డులను మురళీ విజయవాడ ఎం.పికి అందించగా ఎంపి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ విషయంలో, పట్టభద్రుల సభ్యత్వ నమోదు విషయంలో గంగవరపు మురళీ కృషిని అభినందించారు. ఎంపిని కలిసిన వారిలో గంగవరపు మురళితో పాటు టిడిపి నాయకులు బెవర సాయి సుధాకర్, షేక్ నాగుల్ మీరా, పాల్గొన్నారు.

శాప్‌ను ఉత్తమంగా తీర్చిదిద్దుతాం : చైర్మన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్)ను ఉత్తమంగా తీర్చిదిద్ది క్రీడాకారులకు మేలు చేకూర్చే దిశగా రాష్ట్రప్రభుత్వం అడుగులు వేస్తుందని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. పారా స్విమ్మింగ్ క్రీడాకారుడు కనుమూరి సిద్ధార్థ్ వర్మ అతని తల్లిదండ్రులతో కలిసి విజయవాడలోని శాప్ కార్యాలయంలో శాప్ చైర్మన్‌ను కలిశారు. ఈ సందర్భంగా పారా స్విమ్మింగ్‌లో సిద్ధార్థ్ వర్మ సాధించిన మెడల్స్‌ను శాప్ చైర్మన్‌కు చూపించారు. త్వరలో జరిగే పారా స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ప్రభుత్వం నుంచి సహకారం అవసరమని, గతంలో కూడా తమ సమస్యలను పట్టించుకునే నాథుడే లేరని సిద్ధార్థ్ వర్మ తండ్రి రవివర్మ తెలిపారు. పారా స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అవసరమని ఆయన కోరారు. దీనిపై శాప్ చైర్మన్ బదులిస్తూ గత వైసీపీ ప్రభుత్వం క్రీడాకారంగాన్ని పాతాళంలోకి తొక్కేసిందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేసుకుంటూ

క్రీడాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీలను కూడా ఆమోదించిందన్నారు. అనంతరం పారా స్విమ్మింగ్ క్రీడాకారుడు సిద్ధార్థ్ వర్మను శాప్ చైర్మన్ అభినందించారు. శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలను అందిస్తామని వారికి హామీ ఇచ్చారు.

నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో అవగాహన

విజయవాడ :

నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ గులాం మొహిద్దీన్ నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్కుషాప్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ కె.ప్రియాంక మాట్లాడుతూ సామజిక బాధ్యతతో మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించాలన్నారు. మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, మనం నిత్యజీవితంలో చాలా మంది విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు బానిసలై పోతున్నారని, సరైన అవగాహనతో మాదకద్రవ్యాలను కట్టడి చేయవచ్చని, మత్తు పదార్థాల వల్ల విద్యార్థుల జీవితాన్ని నిలువెల్లా నాశనం చేస్తోందని అన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం జరుగుతుందని, అన్నారు. సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ ఉపయోగించాలనే అతి నియంత్రిత కోరికతో ఎక్కువ సమయం కేటాయించడం ద్వారా ఇతర ముఖ్యమైన జీవిత ప్రాంతాలను దెబ్బతీస్తుందని భావోద్వేగ స్థితుల్లో ప్రతికూలమైన మార్పుకు దారి తీస్తుందని అన్నారు. నీతోడు మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ ఎస్‌కె.నజ్మా మాట్లాడుతూ ఈ రకమైన సమస్యలకు సైకియాట్రిస్ట్, సైకాలజిస్టుల అనుభవం కలిగిన నిపుణులచే నీతోడు మానసిక వికాసకేంద్రాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నామని, ఈ రకమైన సమస్యలకు 9490492020 కి ఉచితంగా సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం గులాం మొహిద్దీన్ నగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ అయేషా మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మెదడుపై తీవ్ర ప్రభావం వల్ల శారీరకంగానూ, మానసికంగానూ ప్రభావం చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమములో గులాం మొహిద్దీన్ నగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ఆశా, ఆరోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు,

గులాం మొహిద్దీన్ నగర్ పిహెచ్‌సిలో మాట్లాడుతున్న ప్రియాంక

పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం

విజయవాడ : పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరమని పలువురు పేర్కొన్నారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ బస్టాండ్‌లో మంగళవారం అవగాహన కార్యక్రమం

బస్టాండ్‌లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లీనింగ్ సూపర్‌వైజర్ ఎస్.కె.బాజి మాట్లాడుతూ, నవజీవన్ బాలభవన్ పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటోందని అన్నారు. పిల్లల విషయంలో వారి సంరక్షణ విషయంలో ఎప్పుడు ఫోన్ చేసినా వారికి అందుబాటులో ఉంటోందని, సరైన సమయంలో, సరైన విధంగా స్పందిస్తూ వారి నిత్యావసరాలు, కనీస వసతులు తిండి, గూడు, బట్ట, విద్యలకు లోటు లేకుండా చూస్తోందని అభినందించారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ యం.డి వసంత కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమని, అది పిల్లలకు మరింత అవసరం అని, దానికోసం నవజీవన్ పాటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్టాండ్ క్లీనింగ్ వర్కర్స్ అందరూ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై సదస్సు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ రైతు పేట వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ట్రాఫిక్, రోడ్డు భద్రత నిబంధనలపై ఆటో డ్రైవర్లకు, కారు డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు మంగళవారం నందిగామ పట్టణ సిఐ వై.విల్.నాయుడు, పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకి యూనిఫామ్ తప్పనిసరి వేసుకోవాలని అదే సమాజంలో గౌరవాన్నిస్తుందని తెలిపారు. అలాంటి ఆటో యూనిఫామ్‌ని ఆటోకే తగిలిస్తున్నారని మీకు గౌరవాన్ని ఇచ్చే ఆటో యూనిఫారం వేసుకోవాలని తెలిపారు. ఆటో రాత్రిపూట నడిపేటప్పుడు ఎక్కడైనా నేరాలు జరిగితే నందిగామ పోలీసులకు తెలియజేయాలని కోరారు. మహిళల పట్ల గౌరవంగా ఉండాలని డ్యూటీని నిబద్ధతతో చేయాలని చెప్పారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా

నందిగామలో ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్న సిఐ వైవిఎల్ నాయుడు

పెట్టుకోవాలన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరికి లైసెన్సు తప్పనిసరి కలిగి ఉండాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ ఉండాలని ప్రతి ఒక్కరికి ట్రాఫిక్, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ వైవిల్ నాయుడు, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు ఇతరులు పాల్గొన్నారు.

'ప్రీతికి నేను గ్యారెంటీ' భరోసాతో సరికొత్త టివిసి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆసియాలోనే అత్యంత శక్తివంతమైన మిక్సర్ గ్రైండర్‌గా గుర్తింపు పొందిన ప్రీతి జోడియాక్‌కు అవగాహన కోసం నూతన ప్రచారాన్ని ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి ఎస్.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ప్రముఖ మిక్సర్ గ్రైండర్ బ్రాండ్ ప్రీతి కిచెన్ అప్లయెన్సెస్. ప్రీతి-కి నేను గ్యారెంటీ అనే భరోసాతో ఒక అద్భుతమైన నూతన టీవీ వాణిజ్య ప్రకటనను విడుదల చేసినట్లు తెలిపారు. తమ వినియోగదారులతో మరింత దృఢమైన సంబంధాన్ని ఏర్పరచు కునేందుకు ఈ ప్రకటన ద్వారా తమ మిక్సర్ గ్రైండర్ ప్రతి ఇంటిలోని రోజువారీ దినచర్యలలో ఎలా అల్లుకు పోయిందో చాటిచెబుతుందన్నారు. ఈ సరికొత్త టీవీసీ ప్రీతి జోడియాక్ అత్యున్నత సామర్థ్యాలతో పాటు దాని శక్తివంతమైన పనితీరును ప్రదర్శిస్తుం దన్నారు. ఈ ప్రకటన ద్వారా ప్రీతి జోడియాక్ వంటగదిలోని కష్టమైన రోజువారీ చర్యలను ఎంతో సులభంగానూ, ఆహ్లాదక రంగానూ మారుస్తుందని చెబుతుంది.

స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో సామ్‌సంగ్‌కు అగ్రస్థానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ విడుదల చేసిన తాజా డాటా ప్రకారం, 2024లో వరుసగా మూడో త్రైమాసికంలో భారతదేశంలో విలువ ప్రకారం సామ్‌సంగ్ నంబర్ వన్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌గా నిలిచిందని సంస్థ ఇన్చార్జి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాది మూడో త్రైమాసికంలో భారతీయ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ సామ్‌సంగ్ నేతృత్వంలో అత్యధిక విలువను సాధించిందని తెలిపారు. పరిశోధనా సంస్థ తెలిపిన దాని ప్రకారం 23 శాతం మార్కెట్ వాటాను సామ్‌సంగ్ కలిగి ఉందని తెలిపారు. రానున్న కాలంలో ఇంకా ఉత్పత్తులు అందించి మొదటి స్థానంలోనే ఉంటుందని అన్నారు.

పంచ హారతుల్లో మంత్రి కొల్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి పంచ హారతుల సేవ, స్వామి వారి సహస్ర లింగార్చన, ఊంజల్ సేవలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ కెఎస్ రామారావు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు.

రోగికి రూ.5లక్షలు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన కొత్త నాగరాజు కుమారుడు భవదీప్ కాలు ఆపరేషన్ కారణంగా విజయవాడలో అంకుర ఆస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు అవసరమైన నగదును ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వారికి ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5లక్షలు ఎల్ఓసిని మంగళవారం ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాస్పటల్‌కు వెళ్లి బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.